నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

సోమవారం | ఆగస్టు 26, 2024 | www.navatelangana.com

రోడ్డు మరమ్మతులు చేసిన యువకులు



మరమ్మతులు చేస్తున్న యువకులు

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని జల్లాపల్లి నుండి కోటగిరికు పోయే బైపాస్ రోడ్డు వర్షాల వలన గుంతల మయమై బాటసారులకు, వాహన దారులకు ఇబ్బందిగా మారింది. అది గ్రహించిన జల్లాపల్లి ఆబాది గ్రామ యూవకులు, సామాజిక కార్యకర్త హకీమ్ ఆధ్వర్యంలో గుంతలు, కల్వర్ట్ వద్ద ఏర్పడ్డ పెద్ద గుంతలను పూడ్చి వేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి సామాజిక సేవ చేశారు. ప్రజలు వీరి సేవలకు ధన్యవాదాలు తెలిపారు.

దశాబ్దాలు గడిచినా.. చెత్తకుప్ప జీవితాలే..



నవతెలంగాణ-రామారెడ్డి

భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా. ప్రజల జీవితాలు ఇంకా చెత్త కుప్పలోనే మునిగి తేలుతున్నాయి. బతకాలంటే, కుటుంబాన్ని పోషించాలంటే చెత్త కుప్పలో డబ్బులు, వ్యర్థాలు ఏరుకొని విక్రయించి కుటుంబాన్ని పోషించడం తప్పడం లేదు. రెడ్డి పేట, మద్దికుంట గ్రామ పరిసరాల్లో వ్యర్థంగా ఉన్న కాలి ప్లాస్టిక్ బాట లను సేకరించి రెడ్డిపేట్- రామారెడ్డి రోడ్డు పై మూటను నెత్తిపైన ఎత్తుకొని దాదాపు పది కిలోమీటర్లు కాలినడకన నడుస్తూ విక్రయ కేంద్రం వద్ద రూ 5 కు కిలో చొప్పు విక్రయించి పొట్ట పోసుకుంటున్నారు. దేశం అభివృద్ధిలో దూసుకెళ్తుంది అని చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో స్థాయిలో ప్రజల అభివృద్ధి ఏ మేరకు జరుగుతుందో ఈ చిత్రాన్ని చూస్తే అర్థమవుతుంది.

విద్యా సమస్యలపై ఉలకడు..పలకడు



వినియోగంలో లేని మరుగుదొడ్లు



ఓ పాఠశాల పక్కన చేరిన వర్షపు నీరు



పాఠశాల సమీపంలో అపరిశుభ్రం

- **ఫోన్ చేస్తే లేపరు.. వాట్సాప్ చూడరు**
- **కామారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిపై సర్వత్రా విమర్శలు**
- **పాఠశాలల పర్యవేక్షణ కరువు**

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

కామారెడ్డి జిల్లాకు ఆయనో శాఖకు ఉన్నతాధికారి. వేలాది మంది ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, లక్షలాది మంది విద్యార్థులకు ఒకరకంగా బాస్ అనే చెప్పాలి. సామాన్య ఉపాధ్యాయుల నుంచి సంఘాల నాయకుల వరకూ, విద్యార్థుల నుంచి ప్రజాప్రతినిధుల వరకూ అందరికీ అందుబాటులో ఉండాలి. భౌతికంగా ఆఫీస్‌లో అందుబాటులో లేకుంటే... కనీసం ఫోన్‌లో అయినా అందుబాటులోకి రావాలి. కానీ సదరు అధికారి ఫోన్ చేసినా, వాట్సప్ చేసి స్పందించరని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు పై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యార్థి సంఘాలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నాయి.

కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి బాగా బిజీనేమో ఎంత అంటే... ఒక వారం లేదా పక్షం రోజులు మరీ చెప్పాలంటే పాఠశాలలు ప్రారంభమై రెండున్నర మాసాలు అవుతున్న సమస్యలున్న పాఠశాల వైపు చూడలేనంత. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఎవరైనా మహిళా టీచర్‌కో, లేదా వృద్ధ ఉపాధ్యాయుడికో ఏదైనా సమస్య వస్తే ఆయనను కలవాలంటే గగనమే. తప్పనిసరిగా కలవాలంటే కనీసమంటే రూ. 200 చార్జీ పెట్టుకుని 100 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. అక్కడ దొరికితే మేలు కనీసం సమస్యలు చెప్పుకోవచ్చు. లేదనంటే ఫోన్‌లో దొరకడం కష్టం. కనీసం ఫోన్ చేసిన అయినా వారికి సమాధానం రాదు. ఇదీ నిత్యం విద్యాశాఖలో వందలాది మంది ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్నారు.



పోన్ లేపితే ఒట్టు..

బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మనబడి అభివృద్ధి పనులు, ఈసారి అమలు చేస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై పలుచోట్ల పాఠశాల భవనాలు తాగునీరు మరుగుదొడ్ల సమస్యలు ఉన్నప్పటికీ, పలు వార్త పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ జిల్లా విద్యార్థి విద్యాశాఖ అధికారి స్పందన కరవడంతో సమస్యల మధ్యే ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో సమస్యలు ఉన్నాయంటూ ఫోన్ చేస్తే ఫోను లేపడం లేదని, పోని వాట్సాప్ చేస్తే స్పందిస్తారనుకుంటూ కనీసం చూడరని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సమస్యల ఓడిలో ప్రభుత్వ పాఠశాలలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ ఆదర్శ పథకం మన ఊరు మనవడి పథకల ద్వార పాఠశాలలో ఇప్పటికి సమస్యలు పరిష్కారం కాక సమస్యలతో పాఠశాల విద్యార్థులు సతమతమవుతున్నారు. జిల్లాలోని 23 మండలాలు ఉండగా ఇందులో 526 గ్రామాలు ఉన్నాయి. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 717 ప్రాథమిక ఉన్నత పాఠశాల 217 జిల్లా పరిషత్ హై స్కూల్ 323 జిల్లాలో మొత్తం 1257 పాఠశాల ఉండగా, 1,46,416 విద్యార్థులున్నారు. వీరికి విద్యా బోధించడానికి జిల్లాలో ఉండవలసిన ఉపాధ్యాయులు 4941 మంది. ప్రస్తుతం 3699 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 1242 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలు ఉన్నట్లు సమాచారం. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉన్నాయి. ఇందులో కొందరు అధికారికంగా పాఠశాలలు నిర్వహించగా మరికొందరు ప్రభుత్వానికి కనీస సమాచారం లేకుండానే కొన్ని పాఠశాలలో కొనసాగుతున్నాయి. స్కూళ్లలోనూ, యాజమాన్యాల వద్ద అన్యాయం జరిగినా, ఏదైనా సమస్య ఎదురైనా విద్యాశాఖలోని ఆ ఉన్నతాధికారినే కలవాలి. సార్ కోసం పాన్ చేస్తే లేపరని, తమ బాస్ ఎప్పుడు, ఎక్కడ ఉంటారోనంటూ సమస్యలు విన్నవించడానికి కూడా పలు సంఘాల నాయకులు ముందుకెళ్లడం లేదు. ఫోన్ చేసినా సమాధానం ఉండక పోవటంతో చాలామంది టీచర్లు ఫోన్ చేసేది కూడా మర్చిపోయారు. సామాన్య ఉపాధ్యాయులు, సంఘాల నాయకులకే కాదు అధికార పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులకీ ఇదే సమస్య ఎదురవుతోంది. మొత్తంపై విద్యాశా ఖలో బాస్ తీరు బేజారు అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లాలో ఉన్న విద్యార్థుల, ఉపాధ్యాయుల, పాఠశాలాల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కాగా ఈ ఆరోపణలపై డీఈవోను ఆరా తీసేందుకు ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేరు.



డీఈవో రాజు

త్రివేణి సంగమం వద్ద జలకళ



కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం

- **ఎస్సారెస్పీ 34 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో**

నవతెలంగాణ-రెంజల్

బ్రింజాల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం జలకళ సంతరించుకుంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు గోదావరి నది పొంగిపొర్లు రావడంతో కందకుర్తి త్రివేణి సంగమం జలకళతో కలకలలాడుతోంది. కందకుర్తి గోదావరి లోనున్న శివాలయం చుట్టూ నీరు రావడం తో రైతులు ఆనందం వెల్లివిరుస్తోంది. గోదావరిలోకి నీరు రావడంతో సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రావన్న ఆనందంలో రైతన్న లు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ఎస్సారెస్పీకి ఎస్సారెస్పీ 34 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ఉత్తర తెలంగాణ వరదప్రదాయిని ఎస్సారెస్పీకి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తుతుంది. ఆదివారం ప్రాజెక్టుకు 34952 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5 టీఎంసీల)కు గాను ప్రస్తుతం 1083.20 అడుగుల(54.929 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ప్రధాన కాలువలకు సాగు అవసరాల కోసం 3822 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు.

చేసిన అప్పు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలానికి చెందిన ఆ వ్యక్తి తాను చేసిన అప్పు తీర్చలేక ఆదివారం గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు కామారెడ్డి రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు. కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలానికి చెందిన భూక్య ప్రశాంత్ (26) ప్రయివేటు కంపెనీలో పని చేస్తున్నాడు. 15 నెలల క్రితం అఖిలతో వివాహం అయింది. వచ్చే వేతనం సరిపోకపోవడంతో ఇటీవల భార్యకు సంబంధించిన రెండు తల బంగారాన్ని ఓ ప్రయివేటు కంపెనీలో కుదవ పెట్టి 70,000 అప్పు తీసుకున్నాడు. అట్టి డబ్బును తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. అతను ఆత్మహత్య చేసుకున్న దగ్గరలోని సిసి పుటేజ్ ని పరిశీలించగా అతని ఒక్కడే వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు రికార్డులో ఉందని ఆయన పేర్కొన్నారు.



భూక్య ప్రశాంత్ మృతదేహం

మటన్ కీమాలో బొద్దింక

- **రూ.5000 జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్**



నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

నగరంలోని సాయిమోక్ష హెూటల్‌లో భోజనం చేస్తున్న ఒక వ్యక్తికి ఆహారంలో బొద్దింక వచ్చింది. దీంతో సదరు వ్యక్తి మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే స్పందించిన కమిషనర్ మకరంద్ వెంటనే సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బందిని హెూటల్‌కి పంపించి ఫిర్యాదును పరిశీలింపజేశారు. ఆహారంలో బొద్దింక ఉందని నిర్ధారించుకొని, హెూటల్ యాజమాన్యానికి నోటీస్ జారీ చేశారు. అనంతరం 5000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. హెూటల్ పరిసరాలు, ఆహార పదార్థాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార పదార్థాల నిల్వ ఉంచిన గిన్నెలపైన మూతలు ఉంచాలని కమిషనర్ మకరంద్ హెూటల్ నిర్వాహకులకు ఆదేశించారు.

రాజారాం స్టేడియాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..

నిజామాబాద్ నగరంలోని రాజారాం స్టేడియాన్ని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ఆదివారం ఉదయం పరిశీలించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో గ్రౌండ్ లో కలుగుతున్న ఇబ్బందులపై వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ, సురేందర్, గంగాధర్, సుక్క మధు, సంతోష్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ 2వ డిపో మేనేజర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు



ఉత్తమ అవార్డు అందుకుంటున్న డిపో మేనేజర్ ఎన్.సాయన్న

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ ఉద్యోగులకు టీజీఎస్ ఆర్టీసీ " ప్రగతి చక్రం" అవార్డులను ప్రతేటా అందేస్తుంది. కాగా జోనల్ స్థాయిలో 2023-24కి గాను ఉత్తమ డిపో మేనేజర్ గా నిజామాబాద్-2 డిపో మేనేజర్, ఎన్. సాయన్న ఎంపికయ్యారు. ఆయన శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా ఉత్తమ డిఎం అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న సాయన్నను రీజియన్ అధికారులు అభినందించారు.

డెంగీ 'బెల్స్'

- **జిల్లాలో విజృంభిస్తున్న డెంగ్యూ**
- **సకాలంలో చికిత్స అందక ఇప్పటికే పలువురు మృత్యువాత**
- **పరిసరాల పరిశుభ్రత షరామామూలే పడకేస్తున్న పల్లెలు**
- **జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు : వైద్యుల సూచన**

నవతెలంగాణ-లింగంపేట్

కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ కేసులు విజృంభిస్తున్నాయి. పట్టణం గ్రామాలు తండాలు అనే తేడా లేకుండా విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. దీంతో ఏ ఇంటికి వెళ్లిన జ్వరంతో ఎవరో ఒకరు బాధపడుతున్నారు. పారిశుధ్యం లోపించడంతో రోగాలు విజృంభిస్తున్నాయి. దీంతో డెంగ్యూ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అయితే సకాలంలో వారికి వైద్యం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. డెంగ్యూ బారిన పడి ప్రభుత్వ ఆసుపత్రికి వెళు తున్నా అక్కడ ఆశించిన స్థాయిలో ఫలితం రాకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైపు పరుగులు తీస్తున్నారు. వేలాది రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రికి సమర్పిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు టైఫాయిడ్ మలేరియా చికూన్ గున్యా బారిన పడుతున్నారు. మరోవైపు డెంగ్యూ రోగాల బారిన పడి చిన్న పెద్ద తేడా లేకుండా తల్లడిల్లుతున్నారు.



కామారెడ్డి జిల్లాలోని డెంగ్యూ డేంజర్ స్థాయిలో ఉండడంతో గ్రామీణ ప్రాంత వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. కామారెడ్డి జిల్లాలో వందల సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదు కాగా అనధికారికంగా వేల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఊర్లకు ఊళ్లే జ్వరం బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి జ్వర సర్వే నిర్వహించినా విష జ్వరాలు తగ్గకపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది విష జ్వరాలు విషమించడంతో ప్రతి ఇంటిలో జ్వర వచ్చిన బాధితుడు ఉంటున్నారు.

విద్యార్థి మృతితో గ్రామంలో వైద్య శిబిరం

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సదాశివ నగర్ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన రంజిత్ అనే విద్యార్థి జ్వరం బారిన పడి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో వైద్య సిబ్బంది అప్రమతమై వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులను పంపించేశారు. తాజాగా లింగంపేట మండలంలో బాయంపల్లి కిషన్ నాయక్ తండాలో గత రెండు రోజుల క్రితం కేతావత్ చౌహన్ వీరేందర్ డెంగ్యూ జ్వరంతో మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు నెలకొన్నాయి. రోజురోజుకు డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి తప్ప తగ్గుముఖం పట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే గ్రామంలో చాలామంది జ్వరాల బారిన పడ్డారు. భిక్కనూర్ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం వైరల్ ఫీవర్ తో స్వామి అనే యువకుడు మృతి చెందాడు. జిల్లాలోని గాంధారి మాచారెడ్డి మాచారెడ్డి మండలం లక్ష్మీరావుపల్లి డెంగీ కేసులు అధికంగా న మోదు అవుతున్నాయి.

ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స కోసం వందల మంది ఆసుపత్రిలో కిటకిటలాడుతున్నారు. నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో డెంగ్యూ కేసులు ఇప్పటికే పదికి పైగా నమోదు అయ్యాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఎటు చూసినా రోగులతో ఆసుపత్రి కిటకిటలాడుతుంది.

బాన్సువాడ ఆస్పత్రిలో సైతం రోగాలతో ఆసుపత్రిలో బెడ్లు నిండిపోయాయి. కొంతమంది ఆర్థిక సోమత లేక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకుంటుంటుండగా.. మరి కొంతమందికి తగ్గకపోవడంతో అప్పు చేసి ప్రయివేటు ఆస్పత్రుల బాట పడుతున్నారు.

దోమల నివారణకు చర్యలు శూన్యం

గ్రామాల్లో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో దోమలు విజృంభించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గతంలో ప్రతి పంచాయతీకి దోమల నివారణకు ఫాగ్ మిషన్లను పంపిణీ చేసినా ప్రస్తుత అవి మూలనపడేసి ఉన్నాయి. గ్రామాల్లో అధికారులు పర్యటించి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు తప్ప దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. పల్లెలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నడంతో పారిశుధ్యం పనులు కుంటు పడ్డాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చెందగా మారుతున్నాయి. మమ్మద్ నగర్, నిజాంసాగర్, గాంధారి, లింగంపేట్, మాచారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలంలో గ్రామీణ ప్రాంతాలు గిరిజన తండాలో అధికంగా ఉండడంతో పారిశుధ్యం తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని పలువురు మండిపడుతున్నారు. దోమల నివారణకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించినా పారిశుధ్య పనులు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. మరోవైపు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగడంతో యధా రాజా తథా ప్రజా అన్న చందంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమలు నివారణకు చర్యలు తీసుకొని విష జ్వరాలు విజృంభించకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



డెంగ్యూతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలిక

ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- **డీఎంఅండ్‌హెచ్‌వో చంద్రశేఖర్**

గ్రామాల్లో ప్రజలు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గతంలో జ్వరం వచ్చిన వారికి ఎలాంటి పరీక్షలు నిర్వహించేది కాదని ప్రస్తుతం జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి పరీక్షలను నిర్వహించి రిపోర్ట్ ఆధారంగా మందులను పంపిణీ చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రతి గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే జ్వరాల బారిన పడకుండా ఉంటారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులను ఖర్చు పెట్టుకోకుండా జ్వరం వస్తే గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చి చికిత్స తీసుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం.

సంక్షేమ హాస్టళ్లకు పక్కాభవనాలను నిర్మించాలి

- **యాత్రను ప్రారంభించిన వ్యకాస జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు**



మోటార్ సైకిల్‌యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలను ప్రభుత్వం వెంటనే నిర్మాణం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో సమరభేరి మోటార్ సైకిల్ యాత్ర మూడవ రోజుకు చేరిందని అన్నారు. ఈ యాత్ర న్యాలకల్ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నుండి జెండా ఊపి పెద్ది వెంకట రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వం అభివద్ధి చేయడంలో వైఫల్యం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దష్టి సారించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో వాటర్ ప్యూరిఫైయర్స్ ని ఏర్పాటు చేయాలని దాంతోపాటు సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థినులకు హెల్త్ కిట్స్ అందించాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు కనీసం 3000 వేలకు పెంచాలని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లకు పక్కాభవనాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికనగా తీసుకొని నిర్మాణం చేయాలని, నిత్యావసర సరుకులను గ్రీన్ ఛానల్‌కి పునరుద్ధరణ చేసి మెస్ బిల్లుల బకాయిలను పెండింగ్లో పెట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసిందని అన్నారు. ప్రజా పాలనలోని ప్రభుత్వం గ్రీన్ ఛానల్‌లోకి నిత్యవసర సరుకులను పునరుద్ధరణ చేసి బకాయిలు లేకుండా ప్రభుత్వం పట్టించుకోవాలని తెలిపారు. లేకపోతే భవిష్యత్తులో ఆందోళనలు ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దినేష్, శివ, చక్రి కార్తీక్, శ్రావణ్, జిషాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

ఫ్యూచర్ లైన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేశాధారణతో అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియాంక , స్వప్న మాట్లాడుతూ.. విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయం గుర్చి తెలుపుతు ప్రతి సంవత్సరం ఈ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులతో ఉట్టి కొట్టి ఆనందం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, శ్రీలత, గౌతమి, జమున పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

నవతెలంగాణ-బాల్కొండ


అవగాహన కల్పిస్తున్న పోలీస్‌లు

పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజలకు ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులకు హెల్మెట్ వాడకంపై హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. ముందస్తు జాగ్రత్త తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ సాయికుమార్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజా సేవ చేయడంలో ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఉచిత వైద్య సేవలు చేయడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఐలాపూర్ గ్రామంలో ఆదివారం సూర్య ఆసుపత్రి అధ్వర్యంలో కస్పశ్యామ్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. 400మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సూర్య ఆసుపత్రి శ్యామ్ లాంటి వారు ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం గొప్ప విశేషమని, ప్రతి గ్రామంలో కూడా ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఇలాగే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజీవ్, రమేశ్, శ్యామ్, మల్లేశ్ పాల్గొన్నారు.

అమరులు మక్ధూమ్ మోహియుద్దీన్ 55వ వర్ధంతి



నివాళులు అర్పిస్తున్న సిపిఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సిపిఐ జిల్లా కార్యాలయంలో అమరులు మక్ధూమ్ మోహియుద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కే.భూమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. అమరులు, మహాకవి మక్ధూమ్.మహియుద్దీన్ ఆయన సేవలను గుర్తించి ట్యాంక్ బండ్‌పై ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నైజాం నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ ఆనాటి తెలంగాణలో రజాకార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా సాయిధ రైతంగ పోరాటానికి పిలుపునిచ్చిన నాయకులని అన్నారు. కామ్రేడ్ మక్ధూమ్ మహియుద్దీన్ పిలుపుమేరకే రైతాంగం, ప్రజలు చైతన్యవంతులై నైజాంను తరిమికొట్టి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసుకోవడం జరిగిందని ఆయన పోరాటస్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నిజామాబాద్ నగర కార్యదర్శి వై.ఓమయ్య, సిపిఐ జిల్లా నాయకులు అడ్డికే రాజేశ్వర్, గంగారం, రంజిత్, రఘురాం, గంగాధర్, ఆలీ ఇమ్రాన్, ఫెరోజ్, గంగాధర్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

- ట్రాఫిక్ పోలీసుల అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని ట్రాఫిక్ సిఐ వెంకట్ నారాయణ సూచించారు. ఆదివారం నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్ డిపో ఎదుట నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ, ట్రాఫిక్ సిఐ వెంకటనారాయణ నేతత్వంలో హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ఏసీపీ నారాయణ, సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ.. నిజామాబాద్ కమిషనరేట్‌లో హెల్మెట్ తప్పనిసరి నిబంధన పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధన ఉల్లంఘించే వారికి జరిమానాలు అమలు చేస్తున్నామన్నారు. ఇకపై స్పెషల్ డ్రైవ్‌లు పెంచుతామని, పదేపదే నిబంధన ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరిస్తూ పోలీస్ శాఖ అమలు చేస్తున్న నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ఉండడంతో ప్రమాదాల బారిన పడి తనకు గాయాలవుతున్నయని అన్నారు. వాహనదారులందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.

బాల్కొండ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ఆదివారం గ్రామ అభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా కందారపు రమేష్, ఉపాధ్యక్షులుగా గుట్టపక్క రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఈరయి గణేష్, సహాయ కార్యదర్శిగా తోపారం అశోక్, కోశాధికారిగా ఆరేపల్లి గంగాధర్, ప్రధాన సలహాదారులుగా గడ్డం రవి, బోజిగొల్ల ఎర్రన్న, గుంద్రతి నడిపిపోశెట్టి, గుంద్రతి ఇదాన్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో నూతన కమిటీకి గ్రామ ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అభివృద్ధి కమిటీలేవి?

- సమావేశాలు ఏర్పాటు చేస్తే సమస్యలు పరిష్కారం
- ప్రజల భాగస్వామ్యం లేక ఇష్టారాజ్యంగా నిధుల ఖర్చు

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లాలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ సిహెచ్‌సీ ప్రాథమిక హెల్త్ సెంటర్స్ పిహెచ్‌సీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీలు కొన్ని ఆసుపత్రుల్లో పత్తా లేకుండా పోయాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదివరకు ఆసుపత్రికి సంబంధించిన ఏ పని చేపట్టిన కమిటీ తీర్మానం చేసిన తర్వాతే చేసేవారు.. కానీ ప్రస్తుతం జిల్లాలోని పలు సిహెచ్సీలు, పిహెచ్సిలలో ఆసుపత్రి డెవలప్మెంట్ ఫండ్స్‌ని ఈ అభివృద్ధి కమిటీలు లేకుండానే ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారని ఈ ఆస్పత్రులలో ప్రజల భాగస్వామ్యం సైతం లేకుండానే పోయిందన్న వాదనలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల క్రితం సిహెచ్‌సీలలో స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీలు మూడు నాలుగు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించేవారు.. జిల్లాలోని ఆస్పత్రుల్లో అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్‌వో స్థానిక వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు అయ్యేవారు. గతంలో పలుమార్లు ఆరోపణలు వినిపించాయి. దీంతో ఈ ఆసుపత్రుల్లోని సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని ప్రజల వాదన.

ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో...

గ్రామస్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీల, ఎంపీపీ, జడ్పిటిసిల పదవీకాలం ముగిశాయి. జిల్లాలోని సిహెచ్‌సీ, పీహెచ్‌సీలో ఆస్పత్రులకు వాటి స్థాయికి అనుగుణంగా ఆస్పత్రుల మౌలిక వసతుల కల్పన కోసం నిధులు విడుదలవుతాయి. వీటిల్లోని కమిటీలు నిధులను కమిటీ తీర్మానాల మేరకు ఖర్చుచేయాల్సి ఉంటుంది. వీటికి సంబంధిత నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర కమిటీ సభ్యులు స్థానిక ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాల్సి ఉంటుంది. పిహెచ్‌సిలలో డిప్యూటీ డిఎంహెచ్వోతో, ఎంపీపీ, జడ్పిటిసి, వైద్యాధికారి ఇతర సభ్యులతోపాటు ప్రజల భాగస్వామ్యంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సమావేశాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ ఆసుపత్రులకు కేటాయించిన నిధులు ఎన్నివిడుదల అయ్యాయి. వీటికి ఎలాంటి అవసరాలకు ఖర్చు చేస్తున్నారు. మౌలిక వసతులు కల్పిస్తున్నారా.. లేదా.. ఇలా ఖర్చు చేసే వాటికి ఈ కమిటీ సమావేశాలలో తీర్మానాలుచేసి ఉంచాలి. ఆస్పత్రిలో అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోకుండానే కొంతమంది తీర్మానాలు చేసేస్తున్నారని బలమైన ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. ఇందుకు కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో 2019 సంవత్సరానికి ముందు ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించక పోవడమే ఉదాహరణ. ప్రస్తుతం వైరల్ జ్వరాలతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. దీంతో ఆసుపత్రులకు వచ్చే రోగులకు తాగునీటి వసతి, బెడ్ షీట్లు, ఫర్నీచర్ అత్యవసర సమయాల్లో మందుల కొనుగోలు వీటితోపాటు ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ఇతర సౌకర్యాల కోసం అవసరమైతే కమిటీలు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది.

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే వాళ్ళం..

ప్రస్తుతం ఎంపీపీ, జడ్పిటిసి సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావడం లేదు. అయినప్పటికీ సంబంధిత నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నాం ..

డాక్టర్ రమేష్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ..

దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థగా క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల

నవతెలంగాణ-ఆర్మూర్


న్యాక్ బృందంతో కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్

పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో యూజీసీ న్యాక్ గుర్తింపులో భాగంగా దేశంలోనే అత్యున్నత విద్యా సంస్థగా ఎదుగుతుంది. ఈ సందర్భంగా ఇటీవల న్యాక్ నుండి విద్యారంగ నిష్ణాతులతో కూడిన ప్రొఫెసర్‌లతో, కళాశాల మదింపు ప్రక్రియ జరిగినట్లు కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ న్యాక్ కమిటీ ముందు ప్రధాన ప్రమాణాలపై ప్రజెంటేషన్ సైతం ఇవ్వడం జరిగిందని అన్నారు. కమిటీ సభ్యులు వివిధ డిపార్ట్‌మెంట్‌లను దగ్గరుండి పరిశీలించి లోటుపాట్లను మదింపు చేసినట్టు తెలిపారు. కళాశాల స్థాయిలో పనిచేస్తున్న రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్, ప్లేస్మెంట్ సెల్, అలుమ్ని సెల్, యాంటీ ర్యాగింగ్ సెల్, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సెల్, గ్రీవెన్స్ కమిటీ, మైనార్టీ సెల్, ఉమెన్స్ కమిటీ వంటి వివిధ కమిటీలు, కాలేజీలోని ప్రయోగశాలలు, వాటి మౌలిక సదుపాయాలు, వాటి గుణాత్మక పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. కార్యక్రమంలో న్యాక్ కమిటీ పూర్వ విద్యార్థులతో, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌తో, విద్యార్థుల తల్లిదండ్రులతో, వివిధ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించి వారి నుండి సలహాలు, సూచనలు తీసుకున్నట్టు తెలిపారు. న్యాక్ మదింపు ప్రక్రియ తర్వాత ఎగ్జిట్ మీటింగ్ నిర్వహించి, పూర్తి మదింపు నివేదికను కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యానికి అందజేసినట్టు ఈ సందర్భంగా న్యాక్ పీర్ టీం చైర్మన్ ప్రొఫెసర్ వెంకటేష్ రాయికర్ మాట్లాడుతూ.. న్యాక్ గుర్తింపు వల్ల కళాశాలలు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థాయికి చేరుకుని, లోటుపాట్లను సరిదిద్దుకొని అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అందించేందుకు తోడ్పడతాయని తెలిపారు. తద్వారా దేశంలోనే విశిష్టత విద్యా సంస్థగా గుర్తింపు పొందుతాయని అన్నారు. వాషింగ్టన్ ఒప్పందం ప్రకారం, భారతదేశంలోని ప్రతి ఉన్నత విద్యా సంస్థకు న్యాక్ గుర్తింపు తప్పనిసరని, ఈ కారణంగానే యూజీసీ న్యాక్ గుర్తింపును ప్రవేశపెట్టిందని, అందులో భాగంగానే క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల కూడా యూజీసీ న్యాక్ అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రవేశపెట్టనున్న బైనరీ అక్రిడిటేషన్ విధానం చాల సంక్లిష్టంగా ఉంటుందని వారు పేర్కొన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.కె. పాండే నవతెలంగాణతో మాట్లాడుతూ.. న్యాక్ టీం చేసిన ఎటువంటి సిఫార్సులైనా తూచా తప్పకుండా అమలు చేస్తామని, లోటుపాట్లను యాజమాన్యానికి తెలియజేసి, వాటిని మెరుగుపరచడానికి కృషి చేస్తామని అన్నారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. సంస్థ స్థాపననుండి నాణ్యమైన విద్యను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని, జిల్లాలో ఒకప్పుడు ఎనిమిది కాలేజీలు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య మూడు మాత్రమే మిగిలాయని, నాణ్యమైన విద్య అందించడం వల్లనే తాము నిలదొక్కుకున్నామని చెప్పారు. పూర్తి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, సంస్థకు అటానమస్ హోదా తెచ్చే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే న్యాక్ గుర్తింపును పొందేందుకు కృషి చేస్తున్నామని, దీని వల్ల ఈ ప్రాంతంలో తాము అందించే నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యకు పూర్తి స్థాయి గుర్తింపు వస్తుందని తెలిపారు. క్షత్రియ కళాశాలల వైస్ ప్రెసిడెంట్ అల్జాపూర్ లక్ష్మి నారాయణ, కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కె. పాండే, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సహాయక సిబ్బంది, విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి కృషి చేస్తున్నట్టు చైర్మన్ తెలిపారు.

మూడో కల్లు సొసైటీ అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా?

- కార్మికులకు నెలకు 4వేల వేతనం, ఆ ముగ్గురికి 2లక్షల వేతనమా?
- సభ్యులకు అయిదు నెలలు అయిన అందని వేతనం
- సొసైటీ నుండే కారు డ్రైవర్లకు వేతనమా?

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

నిజామాబాద్ నగరంలోని భవానీ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై బహిరంగంగా చర్చించడానికి సిద్ధమేనా అని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడవ కల్లు సొసైటీకి చెందిన గౌడ కులస్తులతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మూడవ కల్లు సొసైటీలో గీతా కార్మికుల పొట్టను కొట్టి సంఘం బై లాను పాటించకుండా స్వామి గౌడ్ కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించారని, హైదరాబాదులో నాలుగు కోట్ల రూపాయల విల్లాను నిజామాబాద్ లో కోటి రూపాయలతో ఇల్లును, మూడు కార్లను కొనుగోలు చేశారని ఆరోపించారు. డిపో యజమానులుగా చలామణి అవుతున్న మరో ఇద్దరు వ్యక్తులు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి సంపాదించారని ప్రశ్నించారు. ఈ ముగ్గురు మాత్రం నెలకు తల 2 లక్షల వేతనం తీసుకుంటూ కార్మికులకు కేవలం రూ.4000, సభ్యులకు నెలకు 1000 ఇసున్నారని, ఐదు నెలల నుండి సభ్యులకు ఆ వేయి రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. సొసైటీ బైలా ప్రకారం వచ్చిన లాభాలను 15శాతం వాటాను కార్మికులకు పంచాలి 25శాతం లాభాలను గీతా కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలన్నారు.

నగరంలోని మొదటి, రెండవ సొసైటీలో సభ్యత్వంలేని గౌడ కులస్తులను గీత కార్మికుల కోసం గత ప్రభుత్వం మూడవ కల్లు సొసైటీకి అనుమతిచ్చిందన్నారు. సొసైటీ కోసం పోరాడిన వ్యక్తులకు కాకుండా స్థానికేతరులైన స్వామిగౌడ్ తన బంధు బలగం తోటి నింపారన్నారు. వారికి సంబంధించిన ఆధారాలను మీడియా సమక్షంలో చూపించారు. ఈ ఆధారాలు తప్పయితే బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధమేనని నా ఆరోపణలు తప్పని నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని అన్నారు. వేరే జిల్లా వారికి ఓటర్ కార్డులు ఆధార్ కార్డులు ఉపాధి హామీ కార్డులు పెన్షన్ కార్డులు కలిగిన వ్యక్తుల వివరాలను చూపెట్టారు. ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ దిలీప్, ఎక్సైజ్ కోపరేటివ్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ విచారణని పక్కదోవ పట్టించే ప్రయత్నంలో ఫిర్యాదు చేసిన పత్రాలు అన్ని అందజేసిన కూడా మాకు ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంత జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారని మామూళ్ల మత్తులో కూడుకపోయి ఉన్నారని వారి పైన కూడా రాష్ట్రస్థాయి అధికారులకు సైతం ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని అన్నారు. స్థానికులకు సొసైటీలో సభ్యత్వం కల్పించాలని అంతవరకూ పోరాటం ఇదేవిధంగా కొనసాగుతుందని అన్నారు. అక్రమ ఆధార్ కార్డులపై కలెక్టర్ కి పోలీస్ కమిషనర్‌కు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని, ఈ అక్రమ ఆధార్ కార్డుల మార్ఫింగ్ పై కేంద్ర హోంశాఖకు, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సైతం ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సొసైటీ లాభాలపై చేస్తున్న ఆడిట్ రిపోర్టర్ సైతం బయటపెట్టనున్నామని అన్నారు. చీఫ్ ప్రమోటర్ అక్రమ ఆస్తులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. కుల బహిష్కరణ చేసిన రాజగోపాల్ గౌడ్‌ను ఆయన కల్లు దుకాణం ఆయనకు ఇచ్చి కులంలోకి తీసుకోవాలని సిరిగాధ స్వామి గౌడ్ కులంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌడ సంఘం నాయకులు రాజగోపాల్ గౌడ్, సిరిగాథ స్వామి గౌడ్, బాబా గౌడ్, అశోక్ రాజ్ గౌడ్, అఖిల్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, సత్యం గౌడ్ పాల్గొన్నారు.

సొంతగూటికి చేరుకున్న మాజీ సర్పంచ్

- కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-భీంగల్‌రూరల్


కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మానస బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఆయనతోపాటు విగ్నేష్ మాజీ వార్డ్ మెంబర్ శేఖర్ లక్ష్మీ రాజాగౌడ్, రాజేందర్, రాజన్న, మహమ్మద్, మరో 150 మంది ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరె స్వామి, జాగిర్యాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, గాడల గోపి, పసుల రాకేష్, చిన్నోల్ల ప్రశాంత్, విక్రమ్, అశోక్, ఎల్లయ్య,చిన్నారెడ్డి, పల్లే శేఖర్, గంగాధర్, రాజేశ్వర్ శివ నాయక్, రత్నం కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో 59వ వారం "స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ" కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కాలనీలోని పార్క్ వద్ద చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశామని జర్నలిస్ట్ కాలనీ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్ తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

27న జిల్లా సబ్ జూనియర్ టెన్నికాయిట్ ఎంపికలు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 27న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర క్రీడా మైదానం లో జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మెడిదల రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులు ఆర్గనైజింగ్ కార్యదర్శి భూపతికి రిపోర్ట్ చేయాలని క్రీడాకారులు 01-04-2010 తర్వాత జన్మించి ఉండాలన్నారు. వివరాలకు ఈ నంబర్ 9502113860 సంప్రదించాలని తెలిపారు.

ఉచిత వైద్య మెగా శిబిరం

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్, రైస్ ద స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఇస్లాంపుర కొజ్జా కాలనీలో ప్రైమ్ ది స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ పాఠశాలలో కాలనీ వాసులకు ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహా భాగ్యం అని, ప్రజలు ఆరోగ్యం బాగుండాలంటే, డెంగ్యూ, మలేరియా వ్యాధుల రాకుండా ఉండాలంటే పరిసరాల పరి శుభ్రత అవసరమన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా సూఫీ సజ్జదనషిన్ కౌన్సిల్ నిజామాబాద్ చైర్మన్ ఎండి అబ్దుల్ ఖాన్, ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముడస్సిర్, ఎండి. రుమాన్, వివిధ రకాల నిపుణులైన వైద్యులు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ దామోదర్ రావు, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ కౌలయ్య, డాక్టర్ ఖాజా మొనొద్దిన్, డాక్టర్ లుబనా నౌశీన్, డాక్టర్ అలెక్యా, డాక్టర్ చిదుర నవీన్, డాక్టర్ లుగ్మాన్ పాల్గొని పరీక్షలు నిర్వహించారు. అవసరైన ఉచితంగా మందులు పంపణి చేశారు. 200 మంది మెగాహెల్త్ క్యాంపులో పాల్గొన్నారు.

ఎస్సైకి స్వాగతం పలికిన పలువురు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వి.రజనీకాంత్ ను ఆదివారం రోజు పలువురు ప్రముఖులు కలిసి స్వాగతం పలికారు. ముప్కాల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మండల భజరంగ్ దళ్ సభ్యులు, ముప్కాల్ గ్రామ మాజీ వార్డు సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, మండల భజరంగ్ దళ్ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-బాల్కొండ

మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ చైర్మన్ మాలల మోహన్ రెడ్డి ఆదివారం పర్యటించారు. బాల్కొండ మాజీ సర్పంచ్ కాలశ్రీనివాస్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన గడ్డం సాయన్న కుమారుడికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు సాట్ల ప్రవీణ్, మైనారిటీ నాయకులు అప్సర్ ఆజీజ్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయానంద్‌కు ఉత్తమ జేసీసీ అవార్డు


అవార్డు అందుకున్న విజయానంద్

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

హైదరాబాద్‌లో నిర్వహించిన జేసీసీ అలుమ్ని క్లబ్ మిడ్ కాన్ఫరెన్స్‌లో సెనేటర్ విజయానంద్‌కు ఉత్తమ జేసీసీ సభ్యునిగా అవార్డ్ దక్కింది. ఈ అవార్డును జేసీసీ జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ చైర్మన్ జీవిఎస్ రాజు, జోన్ అధ్యక్షులు గోవింద్ కంకాణి అందచేశారు. తాను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి జేసీసీ అలుమ్ని క్లబ్ ఉత్తమ జేసీసీ సభ్యుడిగా అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకముందు కూడా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. సహకరించిన దాతలు హెచ్2వోయుఎస్ఏ చెందిన కొరడా శ్రీలత, గుండు నరేష్ విజయానంద్ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో జేసీసీ బోర్డు సభ్యులు డీవీఎస్ గుప్త, నవీన్ చావ్లా, విశాఖసమీర్, ఇందుర్ సభ్యులు లావణ్య శ్రీహరి, ప్రసన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | ఆగస్టు 26, 2024 | www.navatelangana.com

ఉద్యమాలతో రిజర్వేషన్లు

- ఘనంగా బీపీ మండల్ జయంతి

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీ వర్గాల ప్రజలకోసం, రిజర్వేషన్ల కోసం ఎంతోమంది ఎస్నో పదవులు వదులుకొని ఎంతో మంది ఉద్యమాలు చేస్తే రిజర్వేషన్లు వచ్చాయని ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. అందులో ముఖ్యులైన బీపీ మండల్ జయంతిని బిబిపేట్ మండలంలోని జనగామలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పాత రాము, మాజీ సర్పంచ్ రాజు, ఆకుల రాము, కుమార్, పాత శ్రీనివాస్, బాబు, రాజు, రవి, నరేష్, శేఖర్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బీపీ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కృష్ణారెడ్డి వర్ధంతిలో జుక్కల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి తండ్రి మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్లోళ్ల కృష్ణారెడ్డి కుటుంబం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.



కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆటో డ్రైవర్లకు జీవన భృతి ఇవ్వాలి

- సిఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి
- బాన్సువాడ ఆటో యూనియన్ చైర్మన్ ఎన్నిక

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను రోడ్డున పడేసిందని, ఆటో డ్రైవర్లను జీవనభృతిని అమలు చేయాలని బాన్సువాడ సిఐటియు నేత ఖలీల్ డిమాండ్ చేశారు. ఆదివారం బాన్సువాడ రెడ్డి సంఘం కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్‌ల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో ఆటో యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సంధ్బంగా సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమమే అయినా.. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడం అంతే ముఖ్యమని అన్నారు. ఎన్నికల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆటో డ్రైవర్లకు 12 వేలు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణాలతో ఆటో కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో ఉన్నారని వివరించారు. ఆటో డ్రైవర్లకు ప్రతి నెల రూ.15 వేల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు కొద్ది రోజులుగా నిరసనలు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వారికి తగిన న్యాయం చేయాలన్నారు. ఆటోవాలలా జీవితంలో పండుగ వాతావరణం కనుమరుగైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమ బాధలు గట్టెక్కుతాయని అనుకున్నారని.. కానీ వచ్చిన వారం రోజులకే ఇలా రోడ్డున పడతామని అనుకోలేదంటున్నారని చెప్పారు. ఆటో డ్రైవర్లు కలిసి ఐకమత్యంగా ఉండి ట్రాఫిక్ రూల్ పాటించాలని ట్రాఫిక్ రూల్‌ను ఉల్లంఘించద్దన్నారు. తన అమూల్యమైన సందేశాన్ని ఆటో డ్రైవర్లకు సూచించారు.



కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆటోడ్రైవర్లు

నూతన కార్యవర్గం ఎన్నిక..

బాన్సువాడ టౌన్ ఆటో యునియన్ కార్యవర్గ చైర్మన్‌గా సిఐటియు జిల్లా నాయకులు జె.రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు, అధ్యక్షునిగా చాంద్, కార్యదర్శిగా ఆసిఫ్ ఖాన్, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణ్, క్యాషియర్‌గా విజయ్, సాయిలు, ముహార్తార్, రియాజ్ తదితరులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాప్రభుత్వ పాలన

- కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణాలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోని ప్రజా సమస్యలు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు పరిష్కరిస్తుందని కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ హైదారాబాద్‌లో చెరువులను కబ్జా చేసి నిర్మించిన భవనాలను హైడ్రా ద్వారా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కూల్చేస్తున్నారన్నారు. యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూన్నారని, నాణ్యత లేని ఆహారం తయారు చేస్తున్న హెూటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తూ హెూటళ్లలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణాలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచిందని అన్నారు. అన్ని శాఖల్లో అవినీతి అధికారుల్లో గుబులు మొదలయిందన్నారు. తెలంగాణలోని 72 శాతం మంది ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని పల్స్ ఆఫ్ పీపుల్ అనే సంస్థ పల్స్ ఆఫ్ పీపుల్ ఇన్ తెలంగాణ పేరుతో నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, ప్రజా ప్రభుత్వం పని తీరుకు ఈ సర్వే నిదర్శనమని ఆయన అన్నారు. ఈమధ్యే తెలంగాణలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పల్స్ ఆఫ్ పిపుల్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, శ్రామిక వర్గాలు, విద్యార్థులు, పురుషులు, మహిళలు పాల్గొన్నారని ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు అంచనాలకు మించి సంతృప్తి ఇచ్చిందని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి పాలన పట్ల తెలంగాణ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రజా ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తూ తగు సలహాలు ఇస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

26 మంది మల్టీపర్పస్ జిపి కార్మికులకు పోస్టల్ ఇన్సూరెన్స్



ఇన్సూరెన్స్ కాపీలను అందజేస్తున్న కృష్ణపటేల్

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణ పటేల్ అతని కుమారుడు అడ్విక్ జన్మదినాన్ని పురస్కరించుకొని మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీలో పనిచేసే 26 మంది మల్టీపర్పస్ కార్మికులకు పోస్టల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఇన్సూరెన్స్ కల్పించిన బిజెపి నాయకునికి పంచాయతీ కార్మికులందరూ అభినందనలు తెలియజేశారు. ఇన్సూరెన్స్ కాపీల అందజేత కార్యక్రమంలో శ్రీ పద్ పటేల్, బిజెపి మండల అధ్యక్షులు తెప్పవార్ తుకారాం, బిజెపి పార్టీ యువ నాయకులు తులవార్ సంతోష్, ఆర్.సుభాష్ మల్టీపర్పస్ కార్మికులు పాల్గొన్నారు.

నేడు సామాజిక సేవకురాలు గుర్రాల సరోజనమ్మ సన్మాన సభ

నవతెలంగాణ-బోధన్

ప్రముఖ సామాజిక సేవకురాలు, గవర్నర్ అవార్డు గ్రహీత గుర్రాల సరోజనమ్మకు సాలూర మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ)వద్ద సన్మాన కార్యక్రమం చేపడుతున్నట్లు లైబ్రరీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు స్వామిగౌడ్, లింబూరి లక్ష్మణ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులకు ఘన సన్మానం



చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన, అంకు సంధ్య దామోదర్ దంపతులను ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దామోదర్ స్వగృహంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్‌రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జైతాపూర్ అధ్యక్షులు, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ చైర్మన్ దంపతులకు పూల బొకెను అందించి శాలువులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి పీఏసీఎస్ చైర్మన్ పోల మల్కారెడ్డి, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారాటూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడపల్లి బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల గది నిర్మాణానికి రూ.5లక్షల మంజూరు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో పర్ణశాల గది నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరైనట్లు మాజీ ఉప సర్పంచ్ కప్పదండి అశోక్ తెలిపారు. ఆదివారం నిధుల మంజూరు పత్రాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ తనను కలిసిన గ్రామస్తులకు అందజేశారు. పర్ణశాల గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు సునీల్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు. గ్రామస్తుల తరఫున కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెపు నరసయ్య, కప్పదండి అశోక్, క్రిష్టుడు మల్లయ్య, బాజన్న, శివానంద్, కిషన్, గంగాధర్, పెద్దులు , బాబురావు, చందు గౌడ్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు



సునీల్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఊరి సమీపంలోనే చెత్త డంపింగ్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వారు ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను గ్రామం సమీపంలోనే డంపింగ్ చేయడంతో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజీరా నది సమీపంలో డంపింగ్ యార్డ్ నిర్మించారు. కానీ అది వంతెన నిర్మాణంలో భాగంగా తొలగించారు. అప్పటి నుంచి సేకరించిన చెత్తను పంచాయతీ సిబ్బంది గ్రామం సమీపంలోనే డంపింగ్ చేస్తున్నారు. దాంతో ప్రధాన రహదారి గుండా వెళ్లేవారు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి తడి, పొడి చెత్తను వేరుచేసి సేంద్రీయ ఎరువు తయారుచేసి పంచాయతీకి ఆదాయం కల్పించాలని గతంలోనే అధికారులు నిర్ణయించారు. కానీ సాలూరా పంచాయతీకి ప్రస్తుతం డంపింగ్ యార్డ్ లేకపోవడంతో సిబ్బంది గ్రామం సమీపంలో చెత్త డంప్ చేస్తున్నారు. అధికారులు స్పందించి సాలూర మండల కేంద్రంలో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



మున్నూరు కాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

- మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు రావుల ప్రభాకర్

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి : మున్నూరు కాపులకు జనాభా ప్రతిపాదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు రావుల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మాచారెడ్డి ఎక్స్‌రోడ్‌లో మౌన పోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు రావుల ప్రభాకర్ మాట్లాడుతూ.. మున్నూరు కాపుల జనాభా రాష్ట్రంలో ఎక్కువగా ఉంటుందని ఆ ప్రతిపాదికన తమకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నిధుల కేటాయించాలని కోరుతున్నామన్నారు. అనంతరం గజ్యా నాయక్ తండా గ్రామ అధ్యక్షుడు ముదం నర్సింలు మాట్లాడుతూ.. తమ కులాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని ఈ మౌన దీక్ష చేశామనీ వివరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు మ్యాడం ప్రభాకర్, సలహాదారులు శ్రీకాంత్, శ్రీనివాస్, కల్పన, ముదాం లక్ష్మి, రాజమణి, క్రాంతికుమార్, నవీన్, నిఖిల్, భరత్, సూరజ్, శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్నూరు కాపుల హక్కుల సాధనకు కృషి చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదివారం మద్నూర్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సారంగులవార్ గంగారం మాట్లాడుతూ మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించి మున్నూరు కాపు హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మద్నూర్ మండల కేంద్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు అనుమువార్ హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి సందూర్వార్ హనుమాన్లు, కోశాధికారి ధైదల్ చందర్, కమిటీ సభ్యులు టి.రామ్‌కిషన్, అంజయ్య, తుమ్ రాములు, మాలే శివరాం, పాకల విట్టల్, బంకల హనుమాన్లు, నాగం ప్రకాష్, వడ్డే గంగాధర్, మనూర్ గంగాధర్, వడ్డే హనుమాన్లు, హనుమాన్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ : మౌన దీక్షలో పాల్గొన్న మున్నూరుకాపులు

డొంగ్లి మండలంలో..

డోంగ్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించి మున్నూరు కాపు హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శంకర్, మండల ఉపాధ్యక్షులు రమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బోధన్/ఎడపల్లి

ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను ఆదివారం బోధన్ పట్టణంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్ (చిన్నా), బిజెపి పట్టణ కన్వీనర్ గోపి కిషన్, పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసు, అరవింద్, సందీప్, సీనియర్ నాయకులు పవన్, భూమయ్య, పట్టణ కార్యదర్శులు వెండి గంగాధర్, అగ్నివేశ్, బిజెవైయం పట్టణ అధ్యక్షులు గౌతం గౌడ్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఏశాల సురేందర్, బిజెవైయం పట్టణ ఉపాధ్యక్షుడు ధ్యాకం శ్రీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మండలంలో..

బోధన్ మండలంలో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. బోధన్ బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో రాజన్న చౌరస్తాలో మల్లారం స్వామి వద్దకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అల్పాహారం, పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టి, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అమ్దాపూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు బకెట్‌లు, జగ్‌లు, కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎడపల్లి : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను ఆదివారం ఎడపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో బిజెపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పోచారం గ్రామంలోని రామాలయంలో ఎడపల్లి బిజెపి మండలాధ్యక్షులు కోలా ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడపల్లి మండల పరిధిలో గల అంబం(వై) గెట్ సమీపాన ఉన్న దివ్య సంజీవని ఆలయంలో, బిజెపి రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డితో పాటు ఎడపల్లి మండల నాయకులు కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో ఎంపీ అరవింద్ జన్మదినం సందర్భంగా బాలికలకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎడపల్లి చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్‌రెడ్డి, ఎడపల్లి ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కందగట్ల రాంచందర్, మల్లెపూల శ్రీనివాస్, ఎడపల్లి బిజెపి మండలాధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్, లక్ష్మణ్‌గౌడ్, గంగాప్రసాద్, సాయి, కటకం అరుణ్, బండ విట్టల్ సుప్పాల భూషణం, బట్టు రాజు, జగన్, సాయిలు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : బాలికలకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



రెంజల్‌లో..

రెంజల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, బిజెపి రెంజల్ మండల అధ్యక్షులు నాగులపల్లి గోపికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, ఖ్యాతం యోగేష్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి బాలికలకు బకెట్, మగ్గులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి ఎల్పీ పోచయ్య, చిట్టి, లోలపు వడ్డెన్న, రవి, మేత్రి రాజు, బిజెపి శక్తి కేంద్రం సభ్యులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించకపోతే ఆందోళన చేస్తాం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి కేవలం 50 శాతం కూడా రైతులకు రుణమాఫీ రాలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

జయంతి ఉత్సవాల కోసం పరిసరాలు శుభ్రం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని లచ్చన్ గ్రామంలో ఈ నెలలో నిర్వహించే అన్నా బహుసాటే జయంతి ఉత్సవాల్లో భాగంగా విగ్రహ పరిసరాను ఆదివారం శుభ్రం చేశారు. గ్రామంలో అన్న బహు సాటే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించనున్నట్లు ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు.



జేసీబీతో చెట్ల తొలగింపు

యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా విఠల్



కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన విఠల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని వాజిద్‌నగర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విటల్, జనరల్ సెక్రెటరీగా మహేందర్‌ను గ్రామ కమిటీ సభ్యులను కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్షులు విఠల్, సెక్రెటరీ మహేందర్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విట్టల్ మట్లాడుతూ.. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సూచనలు సలహాలతో గ్రామస్థాయిలో యువకులను చైతన్యపరిచి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి పటేల్, గుండ భూమయ్య, మాజీ ఎంపీటీసీ సాయిలు, కుంటేలప్ప శ్రీనివాస్, గుండ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చీల శంకర్ దంపతులకు ఆదివారం బోధన్‌లోని వారి నివాసంలో సాలూర మండల యూత్ అధ్యక్షులు ఖాజాపూర్ అశోక్ దంపతులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డితో కలిసి ఉన్న ఫోటోలను అందించారు. చీల శంకర్ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఖాజాపూర్ అశోక్ ఆకాంక్షించారు.



వైస్ చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

ఘనంగా బీపీ మండల్ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో బీపీ మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పట్టణ అధ్యక్షులు సాయిబాబా, బీసీ విద్యార్థి విభాగం ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు లింగమయ్య మాట్లాడుతూ బీపీ మండల ఆసలు పేరు బిందెశ్వరి ప్రసాద్ అని, ఆయన బీహార్ మాజీ ముఖ్యమంత్రిగా, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశారని, బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం కృషి చేశారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు పొందే అవకాశం ఉన్నప్పటికీ అనేక వర్గాలుగా విడిపోయిన బీసీలు ఏకం కాకపోవడంతో సరైన న్యాయం జరగడం లేదన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని బీసీ కులగనన చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాజేశ్వర్, సిబ్బంది గంగా ప్రసాద్, పోచయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బీపీ మండల్ జయంతి ఉత్సవాల్లో విద్యార్థులు

రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-బాల్కొండ

మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థిని రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక అయిందని ప్రిన్సిపాల్ శంకర్ ఆదివారం తెలిపారు. నిజామాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి యోగ అసోసియేషన్ అండర్ 16 విభాగం పోటీలో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని రవళిక పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిందని మోడల్ స్కూల్ పిడి ముత్తన్న తెలిపారు. ఈ నెల 30 నుండి 1 వరకు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది వారన్నారు. రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థిని రవళిక ను పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్,ఉపాధ్యాయ బందం అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

సీఎం సహాయ నిధి చెక్కులు మండలంలోని దేగం, పిప్రి, ఆలూర్ గ్రామాల్లో సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి. ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న సీఎం సహాయ నిధిని ఎమ్మెల్యేగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో చెక్కులు ఇచ్చారన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వ పథకాలు కేవలం నిజమైన లబ్ధిదారులకు మాత్రమే చేరేలా చూస్తానని అన్నారు. ప్రభుత్వం ఎన్ని పథకాలు అర్హులకు లబ్ధి చేరకుంటే ఎన్ని పథకాలు పెట్టినా వథా అని అన్నారు. అతి త్వరలో గహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని వారికి డబ్బులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు రోహిత్ రెడ్డి,ఆలుర్ మండల అధ్యక్షుడు గిరీష్, యాదగిరి, హరీష్, ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో
విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ కార్యక్రమం



చేతిరాత గురించి శిక్షణ ఇస్తున్న నిపుణులు భూషణ్‌చౌరస్య

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులోని గాంధీ నగర్‌లోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో విద్యార్థులకు చేతి రాత శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో చేతి రాత నిపుణులు భూషణ్ చౌరస్య మాట్లాడుతూ విద్యార్థులు అందమైన చేతిరాత నేర్చుకొని పరీక్షల్లో మంచిగా రాస్తే మార్కుల శాతాన్ని పెంచుకోవచ్చని అన్నారు. అభ్యాసం చేసి చేతిరాతను అందంగా రాసే విధంగా మార్చుకోగలరని ఆయన అన్నారు. కొట్టివేతలు లేకుండా మరి చిన్నగా కాకుండా మరి పెద్దగా కాకుండా ఒక క్రమమైన పద్ధతిలో పదాలకు మధ్యన సరియైన స్పేస్ వదులుతూ వేగంగా రాయడం అలవాటు చేసుకుంటే పరీక్షల్లో ఇచ్చిన నిర్ణీత సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలిగి మంచి మార్కులు సాధించగలరని ఆయన అన్నారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు అందమైన చేతిరాత కు ఎన్నో మెళుకువలు ఆయన నేర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్, పాలనాధికారిణి పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

5లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

శివాజీ నగర్ ప్రాంతానికి చెందిన ఆర్. మనోజ్ తండ్రి మోహన్‌కు గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్నందున చికిత్స నిమిత్తం అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ సంప్రదించగా వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ వారితో మాట్లాడి సీఎం సహానిధికి సిపారసు చేశారు. అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ లేఖకు స్పందించి 2.50లక్షల రూపాయల ఎల్‌ఓసి పంపించారు ఎల్‌ఓసి కాపీని ఆదివారం ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మోహన్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

అండగా ఉంటాం..
మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్..



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బీ) గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సర్వ రాజును నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. గత కొంతకాలంగా గాల్బాడర్ సమస్యతో బాధపడుతున్న ఆయన ఇటీవలే సర్జరీ చేయించుకున్నారు. అ విషయం తెలుసుకుని ఆదివారం ధర్మారంలోని స్వగహంలో పరామర్శించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన గుడాల నారాయణ భార్య అనారోగ్యంతో మృతి చెందడంతో అయినను పరామర్శించారు. ఎళ్లవేళలా అండగా ఉంటామని అయా కుటుంబాలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో సినీయర్ నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శక్కరి కొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, నీరడి పద్మారావు, శంకర్, మాజీ సర్పంచ్ లింగం యాదవ్, ఆనంద్, సూదాం,మండల మహిళా అధ్యక్షురాలు గీత, కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షులుగా కృష్ణ మురళి



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా రాజుల కృష్ణ మురళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సంఘ భవనంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా రాజుల కృష్ణ మురళీ, కార్యవర్గ సభ్యులుగా రాజుల ప్రసాద్, నాయిని అర్జున్, భోగ నితిన్, చిలుక రమేష్, రచ్చ రమేష్, తాటిపాముల కిషన్, మహిళా సభ్యులుగా భోగ జయశ్రీ, నాయిని రాజమణి, సలహాదారులుగా భోగ సుదర్శన్, రాజుల వివేకానంద్, రాజుల గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికలకు సహకరించిన సంఘ సభ్యులకు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలంబన వృద్ధాశ్రమంలో ట్రస్ట్ అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులైన నోముల రామచంద్రారెడ్డి 80 వ పుట్టిన రోజును ఆదివారం ఆలంబన వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంచారు. ఆశ్రమ వాసులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి ఆర్ వాసు గౌడ్ మాట్లాడుతూ ఆలంబనవాసులకు ప్రతినెలా ఒకరోజు భోజనం వసతి కల్పిస్తున్నారని తెలిపారు. ఆలంబన చైర్మన్ రుక్మారెడ్డి మాట్లాడుతూ.. ఆలంబనకు ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు నోముల రామచందర్ రెడ్డి అందిస్తున్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలంబన వాసుల తరపున ఆర్‌బివిఆర్‌ఆర్ సొసైటీ తరపున రామచంద్ర రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలంబన చైర్మన్ రుక్మారెడ్డి, పరమేష్ గౌడ్ వేణు గౌడ్ పాల్గొన్నారు.

రైల్వే కమాన్.. వర్షపు మడుగు

- ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు
- ఏండ్ల తరబడి ఇదే సమస్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ఉప్లూర్ రోడ్డులో గల రైల్వే కమాన్ కింద రహదారిపై చిన్న వర్షానికే నీరు మడుగు కడుతుండడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పైనుండి రైల్వే లైను వెళ్ళడంతో 5సంవత్సరాల క్రితం రహదారిపై ఈ కమాన్ నిర్మించారు. కమాన్‌కు సమీపంలో రైల్వే కట్ట వెంట,రోడ్డు మీదుగా పారే వర్షాపు నీరు సరిగ్గా రహదారిపై కమాన్ కిందకు చేరి మడుగు కడుతోంది. ఈ సమస్య పరిష్కారం కోసం రైల్వే కట్ట వెంట డ్రైనేజీ నిర్మించారు. కానీ రహదారి పై నిలుస్తున్న నీరు డ్రైనేజీలోకి చేరడం లేదు. కమాన్ కింది నీరు వెళ్ళేందుకు నిర్మించిన డ్రైనేజీ కూడా చెత్త, పిచ్చి మొక్కలతో నిండిపోయి వరద నీరు ప్రవహించే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఏటా వర్షా కాలమంతా ఈ సమస్య ఎదురవుతోంది. ఇటీవల తరుచూ రైల్వే కమాన్ సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్‌లకు లీకేజిలు ఏర్పడి ఆ నీరు కూడా రైల్వేకమాన్ కిందకు వచ్చి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. మండల కేంద్రానికి ఉప్లూర్, ఏర్గట్ల మండలంలోని ఏర్గట్ల, తాళ్ళరాంపూర్, తడ్‌పాకల్, బట్టాపూర్, గుమ్మిర్యాల్, దోంచంద గ్రామాలవారి రాకపోకలు నిత్యం అధికంగా ఉంటాయి. ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళ వాహన చోదకులు ఈ మడుగులో పడి గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు, రైల్వే శాఖ అధికారులు స్పందించి రహదారిపై వర్షాపు వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు,స్థానికులు కోరుతున్నారు.



రైల్వే కమాన్‌లో నిలిచిన వర్షపు నీరు



పిచ్చి మొక్కలతో నిండిపోయిన మురికి కాలువ

కొద్దిపాటి వర్షానికే ఊరుస్తున్న తహశీల్దార్ కార్యాలయం



ఊర్వడంతో కార్యాలయంలో చేరిన నీరు

పెచ్చులూడిన పైకప్పు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కొద్దిపాటి వర్షానికే ఊరుస్తుంది. తహశీల్దార్ కార్యాలయం నిర్మించి సుమారు 40 సంవత్సారాలు దాటిందని స్థానికులు తెలుపుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిసిన కార్యాలయంలో నీరు నిలుస్తుంది. ప్రజలు ఆ నీటిలో నుంచి వెళ్తుండడంతో కార్యాలయం మొత్తం కూడా బురద మయం అవుతుంది. దీంతో కార్యాలయం అంతా తడిగా మారుతుంది. కార్యాలయాన్నికి తమ పనులు నిమిత్తం వచ్చిన ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వెంటనే తహశీల్దార్ భవనం మరమత్తులను చేయించాలని కోరుతున్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నిర్వాహకులు మామిడాల మోహన్‌కు ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు ప్రధానం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ నిర్వాహకులు మామిడాల మోహన్‌కు యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ద్వారా విద్యలో చేస్తున్న సేవలు గాను ఉత్తమ మార్గదర్శకుడిగా "ఎడ్యు లీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్" ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డ్ ప్రధానం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని పార్క్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో 2023- 24 సంవత్సరానికి గాను ఆయన విద్యారంగానికి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఈ అవార్డు ప్రధానం చేశారు. యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ సీఈవో సందీప్ గులాటి, కో ఫౌండర్ ఆశుతోష్ దూబే ఆధ్వర్యంలో, ఇరు తెలుగు రాష్ట్రాలు, బెంగుళూరు, మహారాష్ట్ర నుండి ఎంపికైన కరస్పాండెంట్స్ సుమారు 250 మందికి ఈ వేదిక మీద సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు, సమాజంలో విద్యా వ్యవస్థ ఎలా ఉండాలి, చిన్నారుల మానసిక వికాసాన్ని ఎలా కలగజేయాలనే అనే విషయం మీద విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త గోపాల్ రెడ్డి, నిజామాబాద్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు నిత్యానంద్, రాష్ట్ర నాయకులు సుందర్, కాంతి గంగారెడ్డి, నిజామాబాద్ పట్టణ అధ్యక్షులు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న మామిడాల మోహన్

పీఆర్టీయూ మండల అసోసియేట్ అధ్యక్షుడి ఎన్నిక



నవతెలంగాణ-ఏర్గట్ల

పీఆర్టీయూ మండల అసోసియేట్ అధ్యక్షుడిగా తడపాకల్ పాఠశాలలో పనిచేస్తున్న మైసాల సుధాకర్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. సుధాకర్ ఎన్నికవడంతో ఏర్గట్ల పీఆర్టీయూ మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కృష్ణప్రసాద్, రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన తెలిపారు.

పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ కుమార్



కమ్మర్‌పల్లి : పరామర్శిస్తున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మెండోర మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం పరామర్శించారు.మండల కేంద్రానికి చెందిన మధుమేస్త్రి కూతురు నిత్యశ్రీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. పటేల్ లింగయ్య అత్త ఎర్రక్క ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. అనారోగ్యాలకు గల కారణాలు వారి వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు.

బాల్కొండ:మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కాల శ్రీనివాస్ ఇటీవల మరణించారు .కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదివారం వారి కుటుంబ సభ్యులు పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గన్యా తండాలో మెగా హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని గన్యాతాండ గ్రామపంచాయతీలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని లక్ష్మీ శైలజ హాస్పిటల్ ఆధ్వర్యంలో అజ్మీరా ప్రకాష్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం తన సొంత గ్రామమైన గన్యాతాండలో ప్రతి సంవత్సరం ప్రతి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల వారికి కూడా పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులను అందజేస్తున్నారు. కార్యక్రమంలో పలువురు మల్లారెడ్డి నారాయణ మల్టీస్ స్పెషలిస్ట్ డాక్టర్లు గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.



వినాయక విగ్రహాలు వచ్చేసాయ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని పెద్ద బజార్ రోడ్డు, ఆర్మూర్ రోడ్, కంఠేశ్వర్, వినాయక్ నగర్ రోడ్‌తోపాటు పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను అమ్మకానికి ఏర్పాటు చేశారు. వచ్చేనెల 7న వినాయక చవితి ఉన్నందున నగరంలోని పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను అమ్మకాలకు ఏర్పాటు చేశారు. ఈ వినాయక విగ్రహాలను ముందుగానే కొనుగోలు చేసేందుకు బుకింగులు ప్రారంభించారు. జిల్లాలోని యువజన సంఘాలు, సొసైటీల వారు వినాయక విగ్రహాలను ముందస్తుగా బుకింగ్ చేసుకుని అడ్వాన్స్ డబ్బులను చెల్లింపులు చేస్తున్నారు.

వాహదారులు హెల్మెట్ ధరించాలి

నవతెలంగాణ-మోర్తాడ్

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై విక్రం అన్నారు. మండలంలోని దొన్‌కల్ గ్రామంలో ఆదివారం గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ద్విచక్ర వాహనంపై రహదారి వెంట వెళ్లేటప్పుడు భారీ వాహనాల ద్వారా ప్రమాదాలకు గురై ఇచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండడానికి వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణ రక్షణకు పాల్పడాలని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమకు సహకరించాలని అన్నారు. అనంతరం ధర్మోరా పాలెం వాగు ప్రవహిస్తుందని వాహనదారులు దారి గుండా వెళ్ళకూడదు అంటూ ప్రజలకు సూచించారు. బాగు వెళ్లే దారిలో అడ్డుకట్టను ఏర్పాటు చేశారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విక్రం

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మాక్లూర్/ముప్కాల్/ఏర్గట్ల

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను మాక్లూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. శ్రీ విట్టలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ జననేత, పసిపిల్లల ప్రాణదాత, పసుపు బోర్డు ప్రదాత ఎంపీ ధర్మపురి అరవింద్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రవి యాదవ్, సంతోష్, అనిల్ కుమార్, వినోద్, హన్మ గౌడ్, గంగా రెడ్డి, ఒడెన్న, రమేష్ నాయక్, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

ముప్కాల్:నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ముప్కాల్ మండల కేంద్రంలో ఆదివారం రోజు బీజేపీ నాయకులు మర్రిచెట్టు దేవస్థానం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ప్రయివేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమములో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ముప్కాల్ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్, కార్యదర్శి సాగర్, నాగంపేట్ మాజీ సర్పంచ్ ముత్యం రెడ్డి, బిజెవైఎం ఉపాధ్యాయులు చిల్క దినేష్, గైని శ్రీనివాస్, నర్సయ్య, ప్రతాప్, నరేష్, పోశెట్టి, కింగ్స్ గంగాధర్ పాల్గొన్నారు.

ఏర్గట్ల:ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలోని బాలుర వసతి గృహంలో గల విద్యార్థులకు మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఎంపీ అరవింద్ మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఇందులోభాగంగా బీజేపీ మండలాధ్యక్షులు ఏలేటి నారాయణరెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఘన శ్యామ్, గంగేష్, శేఖర్, భూమేష్, రమేష్, వంశీ, ఆనంద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భాషిత పాఠశాలలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో ఆదివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ.. 19 సంవత్సరాల నుండి తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటు న్నామని అన్నారు. పాఠశాలలో రోబోటిక్స్ ల్యాబ్‌ను 20 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేశామన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో నైపుణ్యం పెంపొందించడానికి శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని అన్నారు కార్యక్రమంలో ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు, సీనియర్ న్యాయవాది భూపతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కృష్ణుడు, గోపికల వేషాధారణలో చిన్నారులు

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మౌన దీక్ష


మౌనదీక్షలో పాల్గొన్న సంఘం సభ్యులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేటలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం సభ్యులు మౌన దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాయిని నరసింహులు మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పిలుపుమేరకు, కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు కేటాయించాలని, డైరీ, పౌల్ట్రీ ఫామ్‌లకు మున్నూరు కాపులకు సబ్సిడీపై లోన్లు అందజేయాలని, మున్నూరు కాపులకు ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం.బేరి లింబాద్రి, ప్రధాన కార్యదర్శి గోపు నర్సింలు, కోశాధికారి శెట్టిపల్లి నారాయణ, ముఖ్య సలహాదారులు ఎం.లింగయ్య, గోపు గంగారాం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ ఎస్సైగా అరుణ్ కుమార్


బాధ్యతలు చేపడుతున్న ఎస్ఐ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్సైగా అరుణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. లింగంపేట ఎస్సైగా ఇదివరకు పనిచేసిన చైతన్యకుమార్ రెడ్డి బదిలీల్లో భాగంగా చేగుంట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానం ఖాళీ అయిపోయింది. ఆయన స్థానంలో సిద్దిపేటలో విధులు నిర్వహించిన అరుణ్ కుమార్ బదిలీపై లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆదివారం స్థానిక పోలీస్ సిబ్బంది సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ సిబ్బంది పనితీరు, తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రాజుల పైసలు.. రాళ్లపాలు

- 1999లో నిర్మించారు.. 2024లో కూల్చుతున్నారు..
- కోట్ల రూపాయలు అవినీతి పాలు
- ఇదీ బాన్సువాడ ఆసుపత్రి దుస్థితి



భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కూల్చివేత ప్రారంభం

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 50 పడకల ఆసుపత్రి భవనం పనుల్లో నాణ్యత లోపించడంతో భవనం 25 ఏండ్లకే శిథిలావస్థకు చేరడంతో అధికారులు శనివారం నుంచి కూల్చివేస్తున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆసుపత్రి కూల్చివేతలో ఎవరి వాట ఎంత అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 1936లో ఆనాటి పురాతన ఆసుపత్రి భవనం ఇప్పటికీ చెక్కు చెదరలేదు. 1999లో ఆస్పత్రి నిర్మించే సమయంలో పురాతన ఆసుపత్రికి ఏమి చెయ్యకుండా అలానే ఉంచి, అందులో తల్లి పిల్లల కోసం వార్డ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 2024లో నిర్మించే కొత్త భవన నిర్మాణానికి పురాతన ఆసుపత్రి అడ్డురావడంతో కూల్చివేశారు. 1999లో నిర్మించిన ఆసుపత్రిపైన పటారం.. లోన లొటారం అన్నట్లు ఉంది.


అప్పటి శిలాఫలకం

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న బాన్సువాడ పట్టణ ప్రజలకు శాశ్వత ఆసుపత్రి భవనం ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎనలేని కృషి చేసి బాన్సువాడ పట్టణానికి మూడు నియోజకవర్గ ప్రజలతో పాటు పక్క రాష్ట్రమైన కర్నాటక, మహారాష్ట్ర ప్రజలు ఇక్కడి వచ్చి చికిత్స పొందుతారని, ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఒప్పించి ఆసుపత్రికి నిధులు మంజూరు చేయించారు.

1997లో నూతన ఆసుపత్రికి అప్పటి మంత్రి నాగం జనార్ధన్ రెడ్డితో శంకుస్థాపన చేయించారు. అలాగే 1999 చివరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చి ఆసుపత్రిని ప్రారంభించారు. 2000వ సంవత్సరంలో అప్పటికే పత్రికలు, నిపుణులు భవన నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందని ఆరోపించారు.

లోపం కనిపించింది.. అధికారులకు కనిపించలే..

1998 నాటికి బాన్సువాడ ఆసుపత్రి భవనం నిర్మాణం సాగుతుండగా పనుల్లో నాణ్యత లోపిస్తుందని ప్రజలు ఆరోపించారు. పత్రికలు సైతం కథనాలు ప్రచురించాయి. కానీ ఇంజనీర్ అధికారులకు నాణ్యత లోపం ఎక్కడా కనిపించలేదు. అందుకే 50 ఏండ్ల వరకు ఉండవలసిన ఆసుపత్రి భవనం 15 ఏండ్లకే శిథిలావస్థకు చేరింది. గత ఐదు, పది సంవత్సరాల నుంచి కొత్త భవనానికి మరమ్మతులు చేస్తు చేస్తూ వస్తున్నారు. మరమ్మతులతో పైపై రంగులతో భవనానికి మెరుగులు దిద్దుతున్నప్పటికీ లోపల లోపాలు అనేకం. ప్రారంభానికి ముందే బీటలువారిన గోడలు దర్శనమిచ్చాయి. అధికారులు, కాంట్రాక్టర్ల ఉదాసీనతతో భవన నిర్మాణంలో నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోందని ఆనాటి అనుభవం ఉన్న వ్యక్తులు ఆరోపించారు.

భవిష్యత్తు తరాలకోసమే పెద్ద ఆసుపత్రి.. సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తాం..

నిత్యం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు గురించి, తన ప్రాంత అభివృద్ధి కోసం పరితపించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నియోజకవర్గ పరిధిలోని బాన్సువాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా కోట్లది రూపాయలతో 1999లో అధునూతన భవనం నిర్మాణం చేసి బాన్సువాడ ప్రజలకు అంకితం చేశారు. బాన్సువాడ నియోజకవర్గ భవిష్యత్తు తరాల ప్రజల కోసం ప్రత్యేక కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి ఒప్పించి బాన్సువాడ ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రికి 37 కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేయించి ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ 'ప్రవేట్ వ్యక్తులు కట్టుకున్న ఇండ్లు 100 ఏండ్లు ఉంటున్నాయి. అదే ప్రవేట్ ఇల్లు కన్న ప్రభుత్వం 20 శాతం అధిక నిధులు ఇచ్చినా.. ప్రభుత్వ భవనం నిర్మించిన 10-15 ఏండ్లకే శిథిలావస్థకు చేరుతున్నాయి.' అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఎందుకిలా జరుగుతోందంటూ పోచారం అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్లు సమిష్టి కృషితో భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

మోడువారిన చింత చెట్టు



నవతెలంగాణ-బోధన్

సాలూర మహాలక్ష్మి ఆలయం వద్ద గల చింతచెట్టు పూర్తిగా ఎండిపోయి మోడువారి పోయింది. దాని సమీపంలో చెట్లు పచ్చగా కళకళలాడుతూ ఉన్నా ఈ చింతచెట్టు మాత్రం ఎలాంటి ఆకులు లేకుండా పూర్తిగా ఎండిపోయి ఉంది. దాంతో ఈ చెట్టు ఎప్పుడు కూలుతుందో నని పలువురు భయాందోళనకు గురవుతున్నారు.

సేవాలాల్ జగదాంబ ఆలయ నిర్మాణం కోసం తీర్మానం


సమావేశంలో పాల్గొన్న బంజారా సేవా సంఘం సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో బంజారా దైవమైన జగదాంబ సేవలాల్ ఆలయ నిర్మాణాల కొరకు ఆదివారం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. బంజారా సేవా సమితి మండలాధ్యక్షులు గన్నునాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని తండాల పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. జగదాంబ సేవాలాల్ ఆలయాలను నెల రోజుల్లో ప్రారంభించాలని తీర్మానం చేశారు. ఆలయాల నిర్మాణం కోసం నిధులు సమకూర్చడానికి ప్రణాళికను రూపొందించారు. ఇందుకు గిరిజనులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశ నాయక్, కిషన్ నాయక్, శివరాం నాయక్, ఈశ్వర్ నాయక్, జగ్రామ్ నాయక్, పరశురాం నాయక్, పిక్కుర్ నాయక్, రమేష్ నాయక్, గోవింద్ నాయక్, పీర్‌సింగ్ నాయక్, మోతీరాం నాయక్, రవి నాయక్, దేశి నాయక్, పీరియా నాయక్, రావు సింగ్ నాయక్, బిచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మున్సిపాలిటీలో 60 జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్, నాయకులు బి.కిషోర్, జి.సురేష్, ఎస్.కిషోర్, మండల నాయకులు కే గోపాల్, శ్రీధర్, రాజేందర్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికో..?

- ఎందరో ఆశావాహులు
- ఎవరి ప్రయత్నం వారిదే


మార్కెట్ కమిటీ కార్యాలయం

నవతెలంగాణ-వర్ని

గత ఆరు నెలల నుంచి వర్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఖాళీ అయ్యింది. మొన్నటి వరకు మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర స్థాయిలో హోదా వస్తోందా? రాదా అనే సందేహంలో ప్రజా ప్రతినిధులు ఆలోచనలో పడ్డారు. ఆ ఆలోచనకు ప్రస్తుతం తెరపడింది. పోచారం శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సలహాదారులుగా కేబినేట్ హోదా కల్పిస్తూ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఎమ్మెల్యే కేబినేట్ హోదా రావటంతో గత కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై కొందరి కన్ను పడింది. ఈ మధ్య కాలంలో మార్కెట్ కమిటీలో జరుగుతున్న అక్రమాలను వెలికి తీసి సీఈవోను కూడా సస్పెండ్ చేయించారు. అప్పటి నుంచి కొత్త సీఈవోతోనే మార్కెట్ కమిటీ కొనసాగుతున్నది.

బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్, ఎమ్మెల్యే, వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డికి క్యాబినెట్ హోదా రావటంతో ఉమ్మడి మండలంలోని ప్రజాప్రతినిధులలో ఆశలు చిగురించాయి. చైర్మన్ పదవి కోసం సుమారు 5 గురు పోటీలో ఉన్నట్లు వారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోనే పోటీ దారులు రోజురోజుకూ పెరుగుతున్నారని చివరికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందోనని రైతులు చర్చించుకుంటున్నారు. చైర్మెన్ పదవికి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎవరి పేరు ఖరారు చేస్తారోనని ఆశవాహులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చాలా రోజుల నుంచి చైర్మన్ లేక మార్కెట్ కమిటీ వెలవెలబోతోంది. వరి పంటలు కూడా దగ్గర పడుతున్నాయి. ఈ తరుణంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కనుక తప్పకుండా చైర్మన్ పదవిని నియమించాల్సిందే. క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని సమాచారం. ఈ పదవి ఆశవాహులలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారో వెచ్చి చూడాల్సిందే.

పూతపూశారు.. మేతమేశారు..

లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టినా అంతేసంగతి

- వర్షాలకు పైకప్పులు కూలి ఊరుస్తున్న ఎస్‌టిఓ కార్యాలయ భవనం
- బిల్డింగ్ ఖాళీ చేసిన అధికారులు


భవనం ఊరుస్తుండటంతో ఖాళీ చేసిన అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

అన్ని శాఖలకు ముఖ్య కార్యాలయమైన ఎస్‌టిఓ కార్యాలయం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఊరుస్తోంది. దాంతో ప్రస్తుతం సంబంధిత అధికారులు బిల్డింగ్‌ను ఖాళీ చేశారు.

ఎస్‌టిఓ కార్యాలయంలో పైకప్పు కూలి వర్షపునీరు కార్యాలయంలో చేరడంతో గత రెండు మూడు సంవత్సరాల కాలంగా వర్షాకాలం వచ్చిందంటే పైకప్పులు కూలడం వర్షపు నీరు చేరడం విధులకు ఆటంకాలు ఏర్పడడం ఎస్‌టిఓ కార్యాలయం ఖాళీ చేయడం ఇతర ప్రభుత్వ కార్యాలయంలో కొనసాగించడం పరిపాటిగా మారింది. గత రెండు మూడు సంవత్సరాల కాలంగా ఇదే పరిస్థితి నెలకొంటుంది. మద్నూర్‌లో గల ఎస్‌టిఓ కార్యాలయానికి 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించారు. బిల్డింగ్ మరమ్మతులు చేయించారు. సంబంధిత గుత్తేదార్ పైపై పూతలు మాత్రమే పూశారు.

పాత బిల్డింగుకు మరమ్మతుల పేరుతో వెచ్చించిన లక్షల రూపాయలతో కొత్త బిల్డింగే నిర్మాణం పూర్తయ్యేదని మండల ప్రజల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. చిన్నపాటి బిల్డింగ్‌కు 2022 సంవత్సరంలో లక్షలు వెచ్చించి సౌకర్యాల నిర్మాణ పనులు చేపట్టగా అలాంటి మరమ్మతుల పనుల్లో తూతూమంత్రంగా మరమ్మతులు చేపట్టడం, 2023 సంవత్సరంలో వర్షాకాలంలోనే ఎస్‌టిఓ కార్యాలయం పైకప్పులు పెచ్చులు పడి టేబుల్‌లపైన ఉన్న కంప్యూటర్లు చెడిపోవడం కార్యాలయంలోని కరెంటు పైప్‌లైన్ చెడిపోవడంతో గత సంవత్సరం కూడా వర్షాకాలంలో కార్యాలయం మార్చుకొని ఇతర బిల్డింగులో కొనసాగించారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. భారీ వర్షానికి పైకప్పు నేలమట్టం కావడంతో కంప్యూటర్లు, ఇతర సామగ్రి, కరెంటు, పైప్‌లైన్ చెడిపోవడం విధులకు పూర్తిగా ఆటంకం కలిగించడం ఎస్‌టిఓ కార్యాలయం మళ్లీ మార్చుకొని ప్రస్తుతం మండల వ్యవసాయ శాఖ కార్యాలయ బిల్డింగులో కొనసాగిస్తున్నారు. ఎస్‌టిఓ కార్యాలయం మరమ్మతుల పనులు తూతూమంత్రంగా పూర్తి చేయడం, లక్షల రూపాయలు కాంట్రాక్టర్ జేబులు నిండాయనే ఆరోపణలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పనులు చేపట్టి లక్షల రూపాయలు కాజేసిన అప్పటి కాంట్రాక్టర్ పట్ల ప్రభుత్వం తగిన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ


ఎన్నికైన మండల కమిటీని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-రెంజల్

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు ముందంజలో ఉందని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పీఆర్టియు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టియు మండల అధ్యక్షుడుగా సోమలింగం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా కిషోర్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా రఫీ ఉలాజిమ్ తాహెర్, ఉపాధ్యక్షులుగా సి.అపర్ణ, కార్యదర్శిగా కె.శ్రీనివాసరెడ్డి, మహిళా కార్యదర్శిగా రాజశ్రీని ఎన్నుకున్నారు. కాగా వారికి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఈల్తేపు శంకర్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, మండల నోడల్ అధికారి ఆంజనేయులు, సాయిరెడ్డి, నరసింహారెడ్డి, బి.వెంకటలక్ష్మి, కృష్ణ, మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు స్కూళ్లకు స్కావెంజర్లు

- స్కూళ్లలో పారిశుధ్య సమస్యలకు పరిష్కారం
- అమ్మ ఆదర్శ కమిటీలకు నిర్వహణ బాధ్యతలు
- అడ్వాన్స్‌గా మూడు నెలల గ్రాంట్ విడుదల
- ఇంకా కలెక్టర్ వద్దనే ఆగిన నిధులు



మండలంలోని మల్లూర్‌తండా ప్రాథమిక పాఠశాల

నవతెలంగాణ-నిజాంసాగర్

ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ల్ లేకపోవడంతో మండలంలో చాలా పాఠశాలలోని పరిసరాలు అధ్వాన్నంగా తయారయ్యాయి. దీంతో స్పందించిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టింది. టాయిలెట్లను శుభ్రం చేయడంతో పాటు మొక్కలకు నీళ్లు పట్టడం, పరిసరాలను శుభ్రం చేయడానికి స్థానికులను నియమించుకోవాలని సూచించింది. నియామకం బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు విడుదల కానున్నాయి.

మండలంలో మొత్తం 7 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 9 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 32 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. మొత్తం దాదాపు 3500 నుంచి 4000 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ స్కూళ్లలో 2021 సెప్టెంబర్ వరకు స్కావెంజర్లు ఉండేవారు. ఆ తర్వాత వారిని తొలగించి పారిశుధ్య బాధ్యతలను పంచాయతీ కార్మికులకు అప్పగించారు. కానీ వారికి పని భారం, వేతనాలు సకాలంలో రాకపోవడంతో పాఠశాలలకు రావడం మానేశారు. దీంతో పాఠశాలను ఊడ్చేందుకు లేకపోవడంతో కొన్నిచోట్ల ఉపాధ్యాయులే సొంత డబ్బులతో స్కావెంజర్లను నియమించుకున్నారు. మరికొన్ని చోట్ల విద్యార్థులే పాఠశాలలను ఊడ్చేవారు. ఇటీవల పాఠశాల పరిశుభ్రత అంశం తెరపైకి రావడంతో సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పాఠశాలలో పారిశుధ్య పరిరక్షణకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో 21 విడుదల చేసింది. ప్రభుత్వం జీవో విడుదల చేసిన కలెక్టర్ నిధులను ఇంకా మండలంలో ఎక్కడ కూడా విడుదల చేయలేరు. ఈ నిధులను జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ నుంచి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు మంజూరు చేయనుంది.

1 నుంచి 30 వరకు విద్యార్థులు ఉంటే రూ.3వేలు, 31 నుంచి 100 వరకు విద్యార్థులు ఉంటే రూ.6వేలు, 101 నుంచి 250 వరకు విద్యార్థులు ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500 వరకు విద్యార్థులు ఉంటే రూ.12 వేలు, 501 నుంచి 750 వరకు విద్యార్థులు ఉంటే రూ.15 వేలు, 750 పైన విద్యార్థులు ఉంటే రూ.20 వేలు మంజూరు చేయనున్నారు.

ఈ నిధులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రతి మూడు నెలలకు ఓసారి ఈ నిధులు విడుదలవుతాయి. కమిటీ, ప్రధానోపాధ్యాయుల భాగస్వామ్యంతో స్కావెంజర్లను నియమించుకోవచ్చు. అయితే క్లీనింగ్, స్లీపింగ్ మొదలైన వాటికి అవసరమైన మెటీరియల్ ఖర్చు కోసం సమగ్ర శిక్ష కింద పాఠశాలకు విడుదల చేసిన కాంపోజిట్ స్కూల్ గ్రాంట్‌ను వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుంది.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన నిర్ణయాన్ని మానుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోనే హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడాన్ని విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పిట్లం, నిజాంసాగర్, పెద్దకొడప్‌గల్ మండలాల మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అనేక పోరాటాలు నిర్వహించినట్టు తెలిపారు. జరిగిన పోరాటాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొని న్యాయబద్ధమైనవని, తప్పనిసరిగా పరిష్కరించాలని మద్దతు పలికి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వంట కార్మికులకు నెలకు 10వేల రూపాయల వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వంట కార్మికులను తొలగించే పనిలో పడ్డారన్నారు. విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీలు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంచుతామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ పిట్లం, నిజాంసాగర్, పెద్దకొడప్‌గల్ మండలాల బాధ్యులు బాలరాజ్, ముత్యమ్మ, హన్మాండ్లు, హన్మంత్‌రావ్, సావిత్రి, సాయన్న, సాయగౌడ్, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.